REGD: NO H. 18 విడిప్రతి 0-20పై. 14-8-64 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 36 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 33

## పి. ఎం. జి. నే మార్చండి!
### నెల్లూరు తపాలా ఉద్యోగుల తీర్మానం

9 తేది జరిగిన నెల్లూరు 3వ తరగతి తపాలా ఉద్యోగుల వార్షిక మహాసభలో, పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ వి. వి. రత్నంగారి బదలీ సందర్భంలో కలుసుకొన్న యూనియన్ కార్యదర్శితో ఆవిషయం చర్చించనిరాకరించిన పోస్టు మాస్టర్ జనరల్ నిరంకుశ దర్పాన్ని గర్హిస్తూ; వారినే ఆంధ్ర సర్కిల్‌నుండి బదలీ చేయవలసిందిగా కోరుతూ తీర్మానం గావించబడింది. ఆ సాయంకాలం జరిగిన బహిరంగ సభలోకూడా పి. ఎం. జి. పాలనపట్ల తీవ్ర విమర్శలు చెలరేగాయి.

# ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ తిమ్మారెడ్డి
## ఏ. సి. ప్రతిపాదన, పట్టాభిరామారావుసమర్థన అనూహితవిశేషాలు

## ఇంకాచిన్నపదవి ఏదివున్నా సేవజేస్తాను" - తిమ్మారెడ్డి

### "ఇంతకంటే చిన్నపదవి ఇంకేముంటుంది?" -సభలో ఒక వ్యాఖ్య

( మా హైదరాబాదు విలేఖరి )

సంజీవరెడ్డిగారు కోరినప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసువ్యవహారాలు సాఫీగా జరిగిపోతున్నాయి. అందుకు తార్కాణం, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెసుకు గొల్లపాటి బ్రహ్మయ్యగారిస్థానంలో అధ్యక్షుడుగా ఎన్నికైపోయిన వైనం.



ఎన్నిక జరగడానికి పూర్వమే, 'బృందావన్'హోటల్ బ్రహ్మయ్యగారితో సహా, తిమ్మారెడ్డిగారి మిత్రులు ప్రదేశ్ కాంగ్రెసు నూతనాధ్యక్షునికి విందులు, సన్మానాలు యేర్పాటుచేస్తూ ఆహ్వానాలు పంచిపెట్టారు.

సోమవారంనాడు గాంధీభవనంలో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్యసమావేశంలో, కొంచం వింత, ఆశ్చర్యం కలిగించినపుదంతం ఒకటేఒకటి— తిమ్మారెడ్డిగారిపేరును ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రతిపాదించడం, మాజీమంత్రి పట్టాభిరామారావుగారు సమర్థించడం— ఈ రెండూ జరుగుతాయని యెవరూ అనుకోలేదు. ఇలాజరగడం సంజీవరెడ్డి – బ్రహ్మానందరెడ్డి నాయకత్వానికి విజయం. మరొక విశేషమేమిటంటే, భూసంస్కరణలులాంటి విషయాలపైన తిమ్మారెడ్డిగారి అభిప్రాయాలను సంజీవరెడ్డిగారు సమర్థించడం. ఆయన నిజాయితైన కాంగ్రెసువాదిఅని, ఆయన తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా, స్పష్టంగా ప్రకటిస్తాడు కాబట్టి ఒక్కడ, ఢిల్లీలోకూడా ఆయనన్ను తప్పుగా అర్థంచేసుకుంటారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తిమ్మారెడ్డిగారు, తమ ఎన్నికకు కృతజ్ఞతలు చెబుతూ చేసిన ప్రసంగంలో ఒక్కమాటఅన్నారు. ఇంతకంటే (ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవి కంటే) ఇంకా చిన్నపదవి ఏదివున్నా వహించి సేవచేస్తానన్నారు. ముందువరుసలోకూర్చొనివున్న ఆంధ్ర కాంగ్రెసు అగ్రనాయకులొకరు, "ఇంతకంటే చిన్న పదవి ఇంకా ఏం వుంటుంది?" అన్నారు. అందులో చాలా

## నియమావళి మార్పులనుకూడా చర్చించే తీరిక, ఓపిక, కోరిక లేని పిసిసి సభ్యులు!

...ఉముందని వేరే చెప్పనక్కరలేదు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలు కాంగ్రెసు సిద్ధాంతాలు కార్యక్రమాలను రూపొందించడంలో ఎలాంటి పాత్రనైనా వహించి చాలా కాలమైంది. ఉదాహరణగా చెప్పాలంటే, రాష్ట్రమంతటా అహార సమస్యపైన, పన్నులు, బంజరుభూములు, వ్యవసాయోత్పత్తిలాంటి విషయాలపైన తీవ్రమైన ఆందోళన, చర్చలు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలన్నీ తీర్మానాలుచేసి దశదాటి ఆందోళనకు, ఉద్రేగింపులు పాదయాత్రలకు దిగాయి. కాని ప్రదేశ్ కాంగ్రెసుమాత్రం ఇంతవరకు ఈ

> ### ఎంతమార్పు!
> ### ఎంతమార్పు!!
>
> 10 తేది పిసిసి సమావేశంలో శ్రీ నీలం సంజీవరెడ్డిగారి వ్యతిరేకిగా పరిగణింపబడే మాజీమంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు ఇలా అన్నారు—
>
> "రాష్ట్రంలో ఏ కార్యకలాపం జరగవలసినా శ్రీ సంజీవరెడ్డి అధారభూతులు. ఆయన రాష్ట్రానికి పట్టుకొమ్మ. వెనుకవుండిఅన్ని పనులు నిర్వహించే పతిభావంతులు. ఆయన ఉక్కుమనిషి"
>
> దీనిపై వ్యాఖ్య అనవసరం.

విషయాలను చర్చించలేదు. అసలు ఆరు మాసాల్కితం జరిగిన సమావేశంలో కేవలం బ్రహ్మయ్యగారిని తిరిగి అధ్యక్షులుగా ఎన్నుకోవడం మాత్రమే జరిగింది. కార్యవర్గ సమావేశం ఒకటి రెండు సార్లు జరిగినా, ఎన్నికలు, అభ్యర్థుల నిర్ణయం లాంటి సంస్థకు సంబంధించిన విషయాలపై ఏవో కొన్ని తీర్మానాలు చేయడం వినా, మరేమీలేదు.


తిమ్మారెడ్డిగారి ప్రసంగం చూస్తే, అసలు ప్రస్తుతం అహార సమస్యను కేంద్రప్రభుత్వమే, ధరల నిర్ణయం, వ్యాపారం జాతీయకరణంలాంటి విధానాలతో, సృష్టించింది. ప్రజల్లో అనవసర భీతావహం కలిగించినట్లుగా తోస్తుంది. అదే అభిప్రాయం కాంగ్రెసువాదులు పలువురిలో కనపడింది. ఈ అభిప్రాయాలను ఒక తీర్మాన రూపంలో ప్రకటించవచ్చునని తలంపుమాత్రం ఎవరికీ కలగలేదు. ఇలాంటి దశలో ప్రదేశకాంగ్రెసుకు, మంత్రిమండలికిమధ్య సన్నిహితసంబంధం, సహకారం వుండాలని తిమ్మారెడ్డిగారు కోరడంలో అర్థమేమిటికనపడలేదు. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు పాలసీ నిర్ణయాలు తీసుకునేది ప్రభుత్వమే అయినా అధికారంలోవున్న పార్టీసంస్థకూడా తన అభిప్రాయాలను ప్రకటించి ప్రభుత్వం కాంగ్రెస్‌వాదులలో అధిక సంఖ్యాకులకు ఆమోదయోగ్యమైన విధానాలు, నిర్ణయాలు జరిగేటట్లు చూడవచ్చును.

బొంబాయిలో జవహర్లాల్ నెహ్రూగారి నిర్యాణానికి పూర్వం ఏ. ఐ. సి. సి., ఆమోదించిన నియమావళి మార్పులకనుగుణంగా ప్రదేశ కాంగ్రెసు నియమావళిలోకూడా కొన్ని ముఖ్యమైన మార్పులను వి. బి. రాజుగారు ప్రతిపాదించారు. వీటినికూడా చర్చించి ఆమోదించే తీరిక, ఓపిక, కోరిక సభ్యులకు లేకుండాపోయింది. వాటిపై నిర్ణయం తీసుకునే అధికారం ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షునికి యిస్తూ సమావేశం నిర్ణయించింది. ఇదంతా ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వంపైన విశ్వాసంక్రింద జమకావాలి. అవుతున్నాయికూడా!

• • •

నీలం సంజీవరెడ్డిగారుకూడా, ఉన్నత పదవులలంకరించిన ఇతర ప్రముఖాంధ్రులవలెనే, ఆంధ్రులు ప్రాంతీయ దురభిప్రాయాలకు అతీతంగా వుండాలని బోధిస్తున్నారు. మైసూరువారు, మహారాష్ట్ర, దివరికి మద్రాసువారు, తమ తమ రాష్ట్రాలలో పుష్కల కర్మాగారాలు నెలకొల్పా

——7వ పేజీలో



ఎర్రకోట బురుజుమీదనుండి నెహ్రూ స్వాతంత్ర్యదిన సందేశం. ఇక ఈ దృశ్యాన్ని మళ్లీ చూడబోము.

BEST WISHES

TO

ALL OUR PATRONS

In Connection with the 17th Independence Day (15.8.64)

From

ama

M/S A. M. A. Laboratories (P) Ltd., HYDERABAD.

Distributors:-

ANDHRA PHARMA DISTRIBUTORS, NELLORE.

